తనపై ఆరోపణల్లో నిజం లేదు

కూసుమంచి, మార్చి 23: తనపై కొందరు కావాలని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, కేవలం రాజకీయంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు మల్లిడి వెంకన్న అన్నారు. మండల పరిధిలోని చేగొమ్మ గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. అధికారులు వాస్తవాలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో అంబాల వీరస్వామి, సుడిగాలి రమేశ్, మద్దినేని వీరభద్రం, వెంకటేశ్వర్లు, బొల్లికొండ వెంకన్న, భిక్షం, కొండలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల తరలింపును మానుకోవాలి

ఖమ్మం సిటీ, మార్చి 23: నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల తరలింపు ఆలోచనను మానుకోవాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీబాబా అన్నారు. శనివారం మెడికల్ కళాశాలను సందర్శించి విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. కాలేజీ తరలింపు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని, శాస్త్రీయ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రికి దగ్గరగా ఉంటే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి వసతులు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు.

మద్యం స్వాధీనం

కల్లూరు, మార్చి 23: మండలంలోని లింగాల, పెద్దకోరుకొండి గ్రామాల్లో బెల్టుషాపుల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. దాడుల్లో రూ.16వేల విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని సత్తుపల్లి ఎక్సైజ్‌శాఖకు అప్పగించినట్లు నియోజకవర్గ ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారి ప్రభాకర్‌రావు తెలిపారు. దాడుల్లో కల్లూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ పీవో వెంకటాచారికి సత్కారం

సత్తుపల్లి రూరల్, మార్చి 23: సత్తుపల్లి జేవీఆర్ ఓసీ పీవోగా విధులు నిర్వహిస్తున్న వెంకటాచారి బదిలీపై వెళ్లడంతో జేవీఆర్ ఓసీ సెక్యూరిటీ ఉద్యోగులు, సిబ్బంది శనివారం సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ నూతన పీవో ప్రహ్లాద్, కిష్టారం పీవో నర్సింహారావు, ఎస్‌వోఎం నర్సింహారావు, సెక్యూరిటీ సీనియర్ ఇన్‌స్పెక్టర్ అజాముద్దీన్, జమేదార్ శ్రీనివాసరావు, మల్లేశ్, సెక్యూరిటీ సిబ్బంది రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, జోసెఫ్, కనకయ్య, సుధాకర్, రాంబాబు, కుమార్, రామకృష్ణ, నగేశ్, సుందర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

HDFC BANK We understand your world **HDFC బ్యాంక్ లిమిటెడ్**

శాఖ కార్యాలయం: డి.నెం. 1-10-60/3, 3వ అంతస్తు, లీగల్ డిపార్ట్‌మెంట్, సూర్యోదయ కాంప్లెక్స్, షాపర్స్ స్టాప్ ఎదురుగా, బేగంపేట్, హైదరాబాద్-500 016, మొబైల్: +91-9550038824

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (చరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదవబడే అనుబంధం IV ప్రకారం)

వివరాలు దిగువ ఇవ్వబడినవి:

వినియోగదారు పేరు	13(2) నోటీసు తేది	నోటీసు మొత్తం
గుగులోత్ నెహ్రూ	13/01/24	రూ. 1034269.33/- (పది లక్షల ముప్పై నాలుగు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయల ముప్పైమూడు పైసలు మాత్రమే)

చరాస్తుల వివరణ:
అనుబంధం-1- బకాయి వివరాలు, వాహన రుణ బకాయి వివరాలు

క్ర. సం.	లోన్ నం.	పంపిణీ తేది	లోన్ మొత్తం	జప్తు మొత్తం	ఈఎంఐ	కాలవ్యవధి
1	133388961	08-09-2022	రూ. 9,68,904	రూ. 10,34,269.33	రూ. 25880	48

అనుబంధం-2- సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు-
I) రుణ బకాయి సెక్యూర్ చేయుట కొరకు HDFC బ్యాంక్‌కి తనఖాపెట్టిన కమర్షియల్ వాహనాల వివరాలు

క్ర. సం.	లోన్ నం.	Reg. No.	మోడల్	ఇంజిన్ నం.	ఛాసిస్ నం.
1	133388961		AL DOST STRONG LS BS VI	GNH03 9699P	MB1AA22E 8NRGZ1072

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ పైన వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **19 మార్చి, 2024**న లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 23.03.2024
అభికృత అధికారి,
HDFC బ్యాంక్ లిమిటెడ్.

పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి

సత్తుపల్లి: చిన్నారులకు అన్నప్రాసనలు చేస్తున్న సిబ్బంది

వేంసూరు: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

సత్తుపల్లి, మార్చి 23: గర్భిణులు, బాలింతలు పోషకాలు కలిగిన ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. శనివారం పట్టణంలోని మసీద్‌రోడ్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. తొలుత గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ కార్యకర్తలు, తల్లులు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

లింగగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో..

పెనుబల్లి, మార్చి 23: మండలంలోని లింగగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పెనుబల్లి సర్కిల్ ఏసీడీపీవో బేగం, పెనుబల్లి స్కూల్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు సరోజిని, సీతమ్మ, పద్మ, కృష్ణవేణి, సామ్రాజ్యం, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

చిన్నమల్లెల, నాయకులగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో..

వేంసూరు, మార్చి 23: మండలంలోని చిన్నమల్లెల, నాయకులగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవానీ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, ఆహారం, ఆరోగ్యం, తాగునీరు, పరిసరాల పరిశుభ్రతపై తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాజమ్మ, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ శాంతిప్రియ, గ్రామస్తులు, తల్లులు, పిల్లలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి ప్రదాతలు ఆ ముగ్గురు..

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సభలో సీపీఐ, ఎస్‌కేఎం నేతలు

సత్తుపల్లి: భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

వైరాటౌన్: మాట్లాడుతున్న పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శిరీష

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 23: నూనూగు మీసాల ప్రాయంలో ఉరి తాడును ముద్దాడిన భగత్‌సింగ్.. అతడి వెన్నంటే నడిచిన రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఉద్యమాల స్ఫూర్తి ప్రదాతలని సీపీఐ నేత బాగం హేమంతరావు పేర్కొన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో గిరిప్రసాద్ భవన్‌లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్ల పోరాటంతోనే శతాబ్దాల కీర్తిని సొంతం చేసుకున్న భగత్‌సింగ్ ఎప్పటికీ మరువలేని మహోన్నత ఉద్యమనేత అని కీర్తించారు. ఆ పార్టీ నాయకులు పోటు ప్రసాద్, జమ్ముల జితేందర్‌రెడ్డి, జానిమియా, సింగు నర్సింహారావు, డి.రమేశ్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో..

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలోనూ ఖమ్మంలో భగత్‌సింగ్ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్‌లో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోర్చా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు, కుటుంబరావు, రమేశ్, నవీన్‌రెడ్డి, మనోహర్, మీరా తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో...

సత్తుపల్లి, మార్చి 23: భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదాన్ని ప్రతిఘటించి లౌకికవాదాన్ని కాపాడుకుందామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి పాండురంగారావు, పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు అన్నారు. శనివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రధాని మోదీ నిజమైన దేశభక్తులైతే భగత్‌సింగ్‌కు భారతరత్న ఎందుకు ప్రకటించలేదన్నారు. కార్యక్రమంలో కొలిక పోగు సర్వేశ్వరరావు, రామకృష్ణ, రమేశ్, రవి, వెంకట్రావు, అశోక్, కవిత, బసవమ్మ, సత్యవతి పాల్గొన్నారు.

పెనుబల్లిలో..

పెనుబల్లి, మార్చి 23: డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక చలమాల సూర్యనారాయణభవన్‌లో శనివారం భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు, డీవైఎఫ్ఐ నాయకులు పటాన్ రోషన్‌ఖాన్, భూక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి..

వైరాటౌన్, మార్చి 23: కేంద్రంలో అధికారంలో ఉన్న ఆర్ఎస్ఎస్, బీజేపీ మోదీ ప్రభుత్వం మనువాద మతోన్మాద మారణకాండకు వ్యతిరేకంగా విద్యార్థులు, యువకులు పోరాడాలని పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డీ శిరీష పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విక్రమ్‌భవన్‌లో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పీవైఎల్, పీడీఎస్‌యూ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీవైఎల్ డివిజన్ నాయకులు ఆలకుంట శ్రీను, నాయకులు ఎత్తర రమేశ్, గోగుల వెంకన్న, డీ దేవా తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, మార్చి 22: ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రా శ్రీకాంత్, కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకల సందర్భంగా ఖమ్మం కాల్వొడ్డు మదర్సాలో శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

సమయపాలన పాటించాలి: అదనపు కలెక్టర్

కార్యాలయాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మామిళ్లగూడెం, మార్చి 23: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కార్యాలయ సమయపాలన పాటించాలని, విధులను సక్రమంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ సూచించారు. నూతన కలెక్టరేట్‌లోని వివిధ శాఖల కార్యాలయాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో ఉద్యోగుల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యాలయం లోపలి భాగంలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ శుభ్రతను పాటించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ వదంతులను నమ్మొద్దు: డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 22: కూసుమంచి మండల కేంద్రంలో శనివారం జరిగిన టెన్త్ పరీక్షల్లో గణితం పేపర్ లీకైందంటూ వస్తున్న వదంతులను నమ్మవద్దని డీఈవో సోమశేఖరశర్మ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. పేపర్ లీకేజీ వార్తలను తాము ఖండిస్తున్నట్లు చెప్పారు. ఆ వార్తలన్నీ అసత్యాలేనని స్పష్టం చేశారు. సదరు పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసినట్లు చెప్పారు. వదంతులు సృష్టిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ముందస్తు హోలీ వేడుకలు

ఖమ్మం వ్యవసాయం, మార్చి 23: ఐసీడీఎస్ ఖమ్మం అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా నిర్వాహకులు శనివారం ముందస్తు హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని చిన్నారులు రంగులతో సంబురాలు చేసుకున్నారు. అలాగే పిల్లలందరికీ హోలీ పండుగ గురించి వివరించారు. గర్భిణులు, బాలింతలు కూడా కుంకుమలు, గులాంలు చల్లుకున్నారు.

విజ్ఞానయాత్రలు అవసరం

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 23: విద్యార్థులు తరగతి గదిలో పాఠాలతో పాటు విజ్ఞాన యాత్రలు అవసరమని డీఆర్ఎస్ కళాశాల చైర్మన్ వీ మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ఖిల్లాను విద్యార్థులు సందర్శించారు. ఖిల్లాలోని జాఫర్‌బావి, ఖిల్లా చరిత్రను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీ శోభ, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, వెంకటకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 23: నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలకు ఐఎస్‌వో సర్టిఫికెట్లను హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందజేసిందని ప్రిన్సిపాల్ పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్య, పరిపాలన అంశాలను పరిశీలించి ఐఎస్‌వో 21001: 2018 సర్టిఫికెట్ అందించారు. హైదరాబాద్ నగరం మినహా తెలంగాణలో సర్టిఫికెట్ అందుకున్న తొలి కళాశాల మహిళా కళాశాల అన్నారు. చెట్లు, నీటి సంరక్షణకి ఐఎస్‌వో 14001:2015 సర్టిఫికెట్, సౌరశక్తి వినియోగిస్తున్నందున ఐఎస్‌వో 5001:2018 సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో ఐఎస్‌వో ఏజెన్సీ ఆడిట్ సభ్యులు శివయ్య, ఐశ్వర్య, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రాకేశ్, రాజిరెడ్డి, కృష్ణవేణి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన రైతులు

కలెక్టర్‌ను సన్మానిస్తున్న రైతులు

మామిళ్లగూడెం, మార్చి 23: దేవుడి భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ టేకులపల్లి గ్రామ రైతులు శనివారం ఆయనను సన్మానించారు. ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ వద్ద 3.10 ఎకరాల భూమి 1966లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పేరున ఉండగా ఆ తరువాత అది అన్యాక్రాంతమైంది. ఈ క్రమంలో ఇటీవల కలెక్టర్ వీపీ గౌతమ్ ప్రత్యేక చొరవతో రికార్డులను పరిశీలించి ఆ ప్రాంతంలో సర్వే చేయించారు. ఆ భూమి ఆంజనేయస్వామి పేరునే ఉన్నట్లు గుర్తించి తిరిగి రికార్డులను సవరించారు. ఈ సందర్భంగా రైతులు పొదిల పెద్ద పాపారావు, పొదిల నర్సింహారావు, దురిశెట్టి వెంకన్న, ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగులు, చింతల ఉపేందర్, పొదిల భిక్షం తదితరులు శనివారం ఐడీవోసీకి వెళ్లి కలెక్టర్‌ను సన్మానించారు.

స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం

నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 23: నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. మేయర్ నీరజ, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..12 సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో రాణించేలా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. అనంతరం ఇన్‌స్పైర్, క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, కాంతారావు, నాగప్రవీణ, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌడ సంఘం బాధ్యుల నియామకం
రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు

నియామక పత్రం అందజేస్తున్న పల్లె లక్ష్మణ్‌గౌడ్

ఖమ్మం వ్యవసాయం, మార్చి 23: తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుమిలి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జిల్లా నూతన కమిటీలను ఎంపిక చేసినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూగౌడ్ తెలిపారు. కుమిలి శ్రీనివాసరావును సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సీనియర్ నాయకుడు సంపెట వెంకటేశర్లును సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ వారికి నియామక పత్రాలు అందజేశారు. సంఘం నాయకులు గుడిద శ్రీనివాసరావు, వీరమల్లు గౌడ్, వడ్లకొండ భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'క్షయ వ్యాధి పట్ల అవగాహన అవసరం'

ఖమ్మం సిటీ, మార్చి 23: క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన గురించి జిల్లా సార్వజనీన ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సదస్సులో ఆయన మాట్లాడారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, రాత్రిపూట చమటలు పట్టినా, ఆకలి మందగించినట్లు కన్పించినా అవి క్షయ వ్యాధి లక్షణాలుగా భావించాలని అన్నారు. అనుమానితులు ఎవరైనా సరే తక్షణమే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. టీబీ అని నిర్ధారణ జరిగితే ఆశా కార్యకర్తల సాయంతో ఉచితంగా మందులు ఇంటికే పంపిస్తామని చెప్పారు. అలాగే, క్షయ రోగులకు రూ.500 చొప్పున ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు. 2025 నాటికి టీబీ నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. వైద్యాధికారులు కిరణ్‌కుమార్, కిరణ్, అనిల్, బాబూరత్నాకర్, అమర్‌సింగ్, జయరామ్, సైదులు, నీలోహన పాల్గొన్నారు.

నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా
ట్రైనీ ఐపీఎస్ బీ మౌనిక

మాట్లాడుతున్న ట్రైనీ ఐపీఎస్ మౌనిక

ఖమ్మం రూరల్, మార్చి 23: నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచామని ట్రైనీ ఐపీఎస్ బీ మౌనిక అన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన తెల్దారుపల్లి, తల్లంపాడు గ్రామాల్లో రూరల్ ఎస్సై రామారావుతో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాలకు చెందిన యువకులు, మహిళలు, పార్టీల నాయకులతో ఆమె గ్రామ సెంటర్లలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని, నిబంధనలు ఉల్లంగించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రాంగణ నియామకాల్లో 'ప్రియదర్శిని' విద్యార్థినులు

విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్, నిర్వాహకులు

ఖమ్మం రూరల్, మార్చి 23: మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ప్రాంగణ నియామకాల్లో సత్తా చాటారు. ఐటీసీ అకాడమీ ఆధ్వర్యంలో ఉద్వేదా హైదరాబాద్ సంస్థ జరిపిన నియామకాల్లో సత్తా చాటినట్లు కళాశాల చైర్మన్ కాట్రాపల్లి నవీన్‌బాబు తెలిపారు. శనివారం కళాశాలలో విద్యార్థినులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఎద్వేదా సంస్థ సీఎంవో రాంకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ బీ గోపాల్, అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మధిరరూరల్, మార్చి 23: మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హెచ్.వీరబాబు ఆధ్వర్యంలో వంగవీడు గ్రామంలో శనివారం హెల్త్‌క్యాంపు నిర్వహించారు. శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ప్రజలు ఇళ్లలో మురుగు నిల్వ లేకుండా చూసుకోవాలని, వాడని సంపులు, గాబులు, కుండలు, బ్లైర్లలో నీరు తీసివేయాలన్నారు. రెండు రోజులు మించి జ్వరం తగ్గకపోతే వెంటనే పీహెచ్ సీకి రావాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ప్రదీప్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామ స్పెషల్‌ఆఫీసర్ శాస్త్రీ, గ్రామసెక్రటరీ రాకేష్, ఆశ కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

పాట్టేళ్ల పందేల పోటీలు

మధిరరూరల్, మార్చి 23: మండలంలోని దెందుకూరు గ్రామంలో అంకమ్మ మహాలక్ష్మమ్మ అమ్మవారి జాతరలో భాగంగా శనివారం పొట్టేళ్ల పందాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, గ్రామరాశి ఉత్సవ కమిటీ వారు ప్రారంభించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని దెందుకూరుకు చెందిన అయితం అప్పారావు జ్ఞాపకార్థం వారి తమ్ముడు అయితం రామయ్య రూ.15,116, రెండో బహుమతి మధిర సాయి ఈ-మాల్ అధినేత వుట్ల వేణు రూ.10,116, మూడో బహుమతి ఖమ్మంపాడు గ్రామానికి చెందిన జంగాల వీరబాబు రూ.5,116 అందజేశారు.

జనగామ వెళ్లిన మీడియా కోఆర్డినేటర్లు

కారేపల్లి, మార్చి 23: జనగామ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం జరిగిన పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డి, ఏనుగుల రాకేశ్ రెడ్డి పాల్గొన్నారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ మీడియా కోఆర్డినేటర్ షేక్ గౌసుద్దీన్ ఆధ్వర్యంలో కారేపల్లి, వైరా, కొణిజర్ల, జూలూరుపాడు, ఏన్కూర్ మండలాలకు చెందిన మీడియా కోఆర్డినేటర్లు అజ్మీర నర్సింహా, ధరావత్ వికాస్, బానోత్ రాజేశ్, దేవరాజు తరలివెళ్లారు.

నర్సింగ్ కళాశాలలో లాంప్ లైటింగ్ కార్యక్రమం

నర్సింగ్ విద్యార్థులతో యాజమాన్యం

సత్తుపల్లి రూరల్, మార్చి 23 : మండలంలోని కిష్టారం నర్సింగ్ కళాశాలలో శనివారం లాంప్ లైటింగ్, కాపింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఏర్పాటు, అభివృద్ధి, 60 మంది విద్యార్థినుల అడ్మిషన్ అనుమతితో కలెక్టర్ పీవీ గౌతమ్ సహాయ, సహకారాలు వెలకట్టలేనివని ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోత్స్న అభిప్రాయపడ్డారు. అనంతరం నర్సింగ్ విద్యార్థినులతో కలిసి ఫ్లోరెన్స్ నైటింగేల్ ప్రతిజ్ఞ నిర్వహించారు. నర్సింగ్ కళాశాల విద్యార్థినులు వారి విద్యను పూర్తిచేసుక